కథ

# న్యూ డ్రెస్స్

## ముకుంద రామారావు

**హడావిడిగా ఇంటిలోకి అడుగు పెట్టింది సుమతి. అంతా టేబులు మీదే పెట్టి వెళ్లాను. భోజనాలు చేసారా నాన్నా అంటూ. ఇంతకీ మీ మనుమరాలేది? ఎక్కడుంది. ఎలా రాసిందట ఆఖరి పరీక్ష? వచ్చీ రావటంతో. ఒక దాని తరువాత ఒకటి, అన్నీ ప్రశ్నలే.**

**నవ్వొచ్చింది సుబ్బారావుకి. ఎండలో పడొచ్చావు తల్లీ. ముందు నీళ్లు తాగు. కాస్త స్థిమితపడ్డాక ఒకటీ ఒకటి అన్నీ నీకే తెలుస్తాయి అన్నాడు.**

మీరలా లైబ్రరీకి వెళ్లొచ్చేలోగా నేను అర్జంటుగా బయటకు వెళ్లాల్సొచ్చింది నాన్నా. ఆ తొందరలో మొబైలు కూడా మరచిపోయాను. ఐనా మనస్సంతా ఇక్కడే ఉంది.

టేబులు మీద ఖాళీ పాత్రలు చూసి, అయితే భోజనాలు అయిపోయాయన్న మాట అనుకుంది.

మీ మనుమరాలు ఏది నాన్నా? ఆ సంగతి చెప్పరు. ఎలా పరీక్ష రాసిందో ఏమో మీకేమైనా చెప్పిందా? తెలుసుకోవాలన్న ఆదుర్దా ఆందోళనతో అడిగింది.

నువ్వొచ్చేముందే వాళ్ల స్నేహితురాలొస్తే అలా వెళ్లొస్తానని చెప్పిందమ్మా. పరీక్షలకేం. అంతా బాగా రాసాననే అంది. ఆ అనుమానం నీకెందుకు? సుబ్బారావు ఊరడింపుగా అన్నాడు.

అది బాగానే రాస్తుంది నాన్నా. అయినా ఒక్కోమారు లేనిపోని టెన్షన్లు పెట్టుకుని అన్నీ తెలిసినవే అయినా పాడుచేస్తుంది. తన ఆదుర్దాకి జవాబుగా చెప్పుకుంది.

ఇంతలోనే రానే వచ్చింది లవ్వి. అమ్మా ఇవ్వాళ ఎంత బాగా రాసావో చెప్పలేనంటూ, వాళ్లమ్మని సంతోషంతో చుట్టేసింది.

పిచ్చి పిల్ల. సంతోషాన్నీ, టెన్షన్‌ని ఏదీ ఆపుకోలేదు. సరే సరే సంతోషం. అప్పుడే స్నేహితుల దగ్గరికి పోయావేం తల్లీ?

లేదమ్మా, మన వీధిలో రమ. దాని పరీక్షలు ఎప్పుడో అయిపోయాయి కదా. ఈ మధ్య ఏవేవో కొనుక్కుంది, అవి చూపిస్తానంటే వెళ్లాను.

బాగున్నాయా ఏవైనా?

దాని మొహం. ఎప్పుడూ ఆ పాత డిజైన్లే కొనుక్కుంటుంది. నాకేవీ నచ్చలేదు. అలా అంటే బాగుండదని బాగున్నాయనే చెప్పాను.

బతికించావు. స్నేహంగా తను కొనుక్కున్నవి చూపిస్తే, నీ పైత్యం పాపం రమ మీద చూపించావేమో అనుకున్నాను. అవును బాగా గుర్తొచ్చింది. నీ పుట్టిన రోజొస్తోంది. ఎప్పటికప్పుడు ఎదిగిపోతున్నావు. కాస్త నీ కొలతలు తీసుకోవాలే తల్లీ. కొత్త డిజైన్ చూశాను ఈ మధ్య. దానికి తగ్గ బట్ట కూడా కొన్నాను. మంచి డ్రెస్సు కుడదామనుకుంటున్నాను నీకు. సుమతి నెమ్మదిగానే చెప్పినా, బతిమాలుతున్నట్టే ఉంది.


వొద్దమ్మా నన్నొదిలేయ్ ఈ మారు. పోయిన సంవత్సరం కూడా ఇలాగే చేసావు. అప్పుడే చెప్పాను. నువ్వొప్పుకున్నావు కూడా అప్పుడు. వచ్చే ఏడాది బయట కొంటానని. అప్పుడలా చెప్పి ఇప్పుడేంటి మళ్లీ. ఎక్కడా ఒప్పుకోనన్న ధ్వనితో మాటాడుతోంది లవ్వి.

పరీక్షలైపోయాయి స్నేహితుల దగ్గరికి పోవాలి. మంచి బ్రాండెడ్ డ్రెస్సులొచ్చాయట. కావాలంటే అవి కొను. నేనూ వస్తాను. నాకు నచ్చినవేవో తీసుకోవచ్చు. మళ్లీ తనే ఖరాఖండిగా అంది, సుమతి ఏదో చెప్పేలోగా.

నేను కుట్టినవాటికంటే అవి బాగుంటాయా? అవేవీ కుదరవు. కొలతలిచ్చిపో కసురుతున్నట్టే అంది సుమతి.

సుమతి కళ్లు గుచ్చుకోకుండా, ఈ గదిలో నుండి, ఆ గదిలోకి తచ్చాడుతూ లవ్వీ ఎక్కడా వినేట్టు లేదు.

సుమతికి చిర్రెత్తుకొచ్చింది. చూస్తున్నారా నాన్నా మీ ముద్దుల మనుమరాల్ని. మేమిలాగే ఉండే వాళ్లమా. మీరేవి తెచ్చినా ఉత్సాహంగా తొడుక్కుని ఎంత ఆనందపడే వాళ్లం. ఇలా ఎప్పుడన్నా ఇబ్బంది పెట్టామా. సుబ్బారావుని నచ్చజెప్పమన్నట్టు రంగంలోకి లాగింది.



సుమతి చెప్పినదానిలో నిజానిజాలు సుబ్బారావుకు తెలుసు. సుమతి కూడా తను కావాలనుకున్నది సాధించుకునేది. ఆ సంగతి సుబ్బారావుకు చెప్పబుద్ధి కాలేదు.

చూద్దాములే తల్లి. ఈ రోజే దాని

పరీక్షలు అయిపోయాయి. దాన్ని కూడా కాస్త ఊపిరి పీల్చుకోనివ్వు. నువ్వలా వెంట పడిపోకు. ఒకటి రెండు రోజుల్లో నేనే ఏదో లా నచ్చజెప్తాను కదా. దాన్నిప్పుడొదిలేయ్ సుబ్బారావు అన్నది సుమతికి నచ్చలేదు.

చెప్పక చెప్పక మీకు చెప్పాను నాన్నా. రాను రాను దీనితో ఇబ్బందవుతోంది అని కాస్సేపు మొత్తుకుంది.

లవ్వీ బయటకెళ్లాక తాను తెచ్చిన కొత్త బట్ట చూపించి, తానెలా కుడదామనుకుందో డిజైను చూపించి, కాస్సేపు మళ్లీ బాధప డింది. సుబ్బారావుకు సుమతి సంగతి తెలి యనిదేముంది. ఆ కోపం చల్లారేక మాటాడ దాములే అనుకున్నాడు.

ఆ రాత్రి మనుమరాలుతో ఇవీ అవీ చాలా మాటాడేక, డ్రెస్సు ప్రస్తావన తీసుకొచ్చాడు. నేను మీ అమ్మకి ఎలాగోలా చెబుతానుగాని, నాకు చెప్పు మీ అమ్మ కుట్టిన డ్రెస్సు ఎందుకు వద్దంటున్నావో. పైగా ఆ బ్రాండెడ్ డ్రెస్సులేమిటి తల్లీ. ఏవో టీషర్టులు, జీన్ ఫేంట్లూనా? ఏమీ తెలియ నట్టు ప్రేమతోను అమాయకంగా అడిగాడు.

అదికాదు తాతయ్యా. నాకు తెలుసు మా అమ్మ బాగానే కుడుతుందని. పోయిన సంవత్సరం తను కుట్టినవే వేసుకున్నాను. నాకవి నచ్చాయి కూడా. కానీ ఈ ఊర్లో, అవి ఏవో ఊరోళ్ల డ్రెస్సుల్లా చూస్తారు. మా స్నేహితుల ఎగతాళీ ఇంతా అంతా కాదు. ఎలాగో మొండిగా పోయినేడాది గడిపేయగలిగాను. ఆ సంగతి అమ్మకీ తెలుసు. వేసుకునేదాన్ని నేను కదా? నా ఇష్టం ఏమీ అవసరం లేదా? నువ్వే చెప్పు తాతయ్యా? అని సుబ్బారావునడిగింది.

అవును నువ్వన్నట్టు బ్రాండెడ్ డ్రెస్సు లంటే నువ్వనుకున్నవే. మా క్లాసు వాళ్లు వేసుకొస్తుంటారు, నువు చూసే ఉంటావు తాతయా ్య అంది.

సుబ్బారావుకి పరిస్థితి అర్థమయింది. ఏదో ఒక ఉపాయం ఆలోచించాలనుకున్నా డు. అవును తల్లీ అవును. అమ్మతో మాట్లా డ్తానులే అన్నాడు.

ఇంకో రెండు రోజుల్లో ఆఫీసు పని మీద కలకత్తా వెళ్లిన సుమతి భర్త సురేష్ కూడా వచ్చాడు. ఆ రోజు భోజనాల దగ్గర భర్తతో అదే ప్రస్తావనతో మళ్లీ ప్రత్యక్షమైంది సుమతి. మీరు దాన్ని మరింత ముద్దు చేసి పాడుచేస్తున్నారన్నా అతనేమీ అనలేదు.

కాస్సేపయ్యాక ఆ బట్టలెంతకి కొన్నా వన్నాడు.

ఇది ఇలాంటిదని తెలిసే చాలా ఖరీదైన బట్ట కొన్నాను. చీరకని పెట్టుకున్న డబ్బు కూడా దీనికి పెట్టానంది. ఎంత ఖర్చయిం దో మాత్రం చెప్పటం ఇష్టం లేకో, చెప్తే ఏమంటారోననో...

ఆ కొనేదేదో దాన్ని అడిగి, దానికి నచ్చిందే తీసుకుని ఉంటే ఈ ఇబ్బంది ఉండేది కాదు కదా అన్నాడు.

అవునవును. మీరు నన్నే అంటారని తెలు సు. లోకువ నేనే కదా? కూతురు తప్పేమీ కనిపించదు. నా కూతురు విషయంలో నాకూ కొన్ని ఊహలుంటాయి కదా?

తప్పొప్పుల విషయం మాటాడటం లేదు సుమతీ. ఎదుగుతున్న పిల్లల విషయంలో వాళ్ల భావాల్ని మరీ అంతగా తీసిపారేయ లేం కదా. వారితో ప్రేమతో స్నేహితుల్లా ఉంటూనే వాళ్లు మనకు నచ్చిన విధంగా మలుచుకోవాలి. కాస్త అనునయంగానే అన్నా సుమతికి రుచించలేదు.

**సుబ్బారావుకి లోలోపల ఆనందంగా ఉంది, తన సలహాకి వ్యతిరేకత లేకపోవటం చూసి. ఏదో కొన్ని రోజులు పిల్లలతో గడిపి వెళ్దామని వచ్చాను. ఆనందంగా వారితో ఉన్నన్నాళ్లా ఉండటంకంటే తనకు కావల్సిందేముంది. ఎంతయితే అంత అవనీ తల్లీ.**

కోపం తీరేక, సుమతికి సురేష్ చెప్పింది నిజమే అనిపించింది. మళ్లీ అంత డబ్బులు పెట్టి ఏవో బ్రాండెడ్ డ్రెస్సులు కొనాలంటే ఎలా, ఈ కొన్నదేమి చేయాలి. ఆలోచిస్తు న్నకొద్దీ మనస్సు పాడవుతోంది తప్ప, ఏమి చేయాలన్నది తోచటమే లేదు.

అంతా గమనిస్తున్న సుబ్బారావు ఒక అవకాశం దొరికిందనుకున్నాడు. ఎలాగూ తాను లవ్వీకి డ్రెస్సు కొనాలనుకుంటున్నా డు కాబట్టి, లవ్వీకి నచ్చిన ఆ బ్రాండెడ్ డ్రెస్సేదో తాను కొంటానని. సుమతి కొన్న బట్ట తన మేనకోడలు రమణికి తానను కున్నట్టుగా డ్రెస్సు కుట్టివ్వమని సలహా ఇచ్చాడు. ఇదేదో బాగుందిగాని, మీకు తెలి యదు నాన్నా మీ చేత, మీ మనుమరాలు ఎంత ఖర్చు పెట్టిస్తుందో. పైగా రమణికి తాను కుట్టింది దీనిలానే నచ్చుతుందో లేదో అంది అనుమానంతో సుమతి.

సుబ్బారావుకి లోలోపల ఆనందంగా ఉంది, తన సలహాకి వ్యతిరేకత లేకపోవ టం చూసి. ఏదో కొన్ని రోజులు పిల్లలతో గడిపి వెళ్దామని వచ్చాను. ఆనందంగా వారి తో ఉన్నన్నాళ్లా ఉండటంకంటే తనకు కావ ల్సిందేముంది. ఎంతయితే అంత అవనీ తల్లీ. దాని సంతోషం కంటేనా. నాకు తెలుసు రమణికి అత్తంటే ఎంత ఇష్టమో. దాని కొలతలేవో మీ తమ్ముడు సాగర్ని పంపించమంటాను. ఏమంటావు తల్లీ అడిగాడు సుబ్బారావు.

సరేనంది సుమతి. ఇంత సులువుగా ఇదేదో తెగుతుందనుకోలేదు.

ఒక వారం పది రోజుల్లో సాగర్ రమణి ని తీసుకొని వచ్చాడు. తండ్రిని తనతో తీసుకుపోదామని. సుమతి తమ్ముడ్ని, రమ ణిని చూసి మురిసిపోయింది. తాను కుట్టిన డ్రెస్సు రమణికి తొడిగించి అంతకంటే మురిసిపోయింది. ఎన్నిమార్లు చూసిందో, ఎన్ని కోణాల్లో చూసిందో. తన కూతుర్ని ఆ డ్రెస్సులో ఊహించుకుని మరీ చూసిం ది. లవ్వీని పిలిచి మరీ చూపించింది.

అవునమ్మా నువ్వు కుట్టింది రమణికి చాలా బాగుంది అంది లవ్వీ.

నీకయితే బాగుండేది కాదా అనడిగింది సుమతి ఊరుకోక.

లవ్వీ ఏమీ మాటాడలేదు. ఇంక దాన్ని పొడిగించి. ఇంకేవో ఆమెతో వినటం ఇష్టం లేక. గొణుక్కుంటూ సుమతి ఆప్యాయంగా రమణిని తీసుకుని వంటగదిలోకి వెళ్ళింది.

ఆ సాయంత్రం అందరూ వాకిట్లో కూర్చున్నప్పుడు లవ్వీ రమణిని అడిగింది. రమణీ నిజం చెప్పు, అమ్మ కుట్టిన డ్రెస్సు నీకు నచ్చిందా అని.

అత్త ఇంత అద్భుతంగా కుడుతుందనుకో లేదు లవ్వీ. చాలాబాగుంది. మా ఊర్లో ఈ డ్రెస్సుని అందరూ చూసి అడుగుతారు. ఎవరు కుట్టారు. ఎక్కడ కొన్నారని. ఇంత కొత్త డిజైను అక్కడికి ఇంకా రాలేదు. అత్త య్యకి థాంక్స్ చెప్పాలి తప్పకుండా.

సుమతి, సురేష్ సాగర్ సుబ్బారావు అందరూ పొంగిపోయారు.

అయితే లవ్వీ ఆగలేదు. అత్తయ్యని బుట్టలో వేసుకుంటున్నావు బాగానే ఉంది గానీ, నా డ్రెస్సు ఎలా ఉందంటావు. ఇదే డ్రెస్సు నీకు బాగుండదా అంది.

రమణి ఇబ్బంది పడింది, ఏమి చెప్పాలో తెలియక. అందరూ ఎదురుచూస్తున్నారు, మరీ ముఖ్యంగా సుమతి. లవ్వీ నీ డ్రెస్సు తప్పకుండా ఇక్కడ వేసుకోటానికి బాగుందీ, నాకైనా సరే అంతే. నా డ్రెస్సు మా ఊర్లో వేసుకోవటానికి నాకూ అంతే బాగుంటుంది.

అయినా అత్తయ్యా, షో కేసుల్లో డ్రెస్సు లు మాయమైపోయి మాలాంటి పిల్లల కళ్ల ల్లో దాక్కుంటాయి. వాటిని మేము పొమ్మ నలేము కదత్తా. పాపం లవ్వీ మాత్రం ఏం చేస్తుంది? అంది కాస్త ఆగి రమణి.

మొహామొహాలు చూసుకున్నారు అంద రూ. సుమతి సంబరపడిపోయింది మేనకో డలు తెలివికి.

ఆదివారం క్విజ్

# సమాధానాలు

1. పూనా
2. పండిట్ జవహర్ లాల్ నెహ్రూ
3. 510 మిలియన్ చ.కి.మీ.
4. థేమ్స్ నది
5. 7వ నెంబరు జాతీయ రహదారి